
బీఎన్‌రెడ్డినగర్‌లో కుటుంబసభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి


చేవెళ్ల మండలం కౌకుంట్లలో ఓటు వేసిన మహేశ్వరం బీఆర్‌ఎస్ అభ్యర్థి సబితారెడ్డి, కుటుంబసభ్యులు


శంకర్‌పల్లి మండలం మాసానిగూడలో ఓటు వేసిన మహేశ్వరం కాంగ్రెస్ అభ్యర్థి కేఎల్లార్


చైతన్యపురిలో ఓటు వేసిన దివ్యాంగులు

ఎల్‌బీనగర్‌లో పోలింగ్ ప్రశాంతం

మొత్తం 49.11 శాతం నమోదు • గతంలో కంటే 0.4 శాతం తక్కువ

ఓటు వేసేందుకు ఆసక్తి చూపని ఓటర్లు


చైతన్యపురిలో.. 95 ఏళ్ల వృద్ధురాలు దుగ్గు గౌరమ్మ


హయత్‌నగర్‌లో .. 97 ఏళ్ల వృద్ధురాలు నాగమణి

ఎల్‌బీనగర్: ఎల్‌బీనగర్ నియోజకవర్గంలో గురువారం అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాతంగా ముగిసింది. 2018లో జరిగిన ఎన్నికల్లో కంటే ఈ సారి తక్కువ శాతం పోలింగ్ జరిగింది. సాయంత్రం పోలింగ్ ముగిసే వరకు 49.11 శాతం మాత్రమే నమోదు కావడం గమనార్హం. గత ఎన్నికల్లో కంటే ఈసారి పోలైన ఓటింగ్ శాతం 0.4 శాతం తగ్గింది. ఉదయం 11గంటలకు 11,18 శాతం మాత్రమే పోలింగ్ జరిగింది. చలిగా ఉండటంతో చాలా మంది ఓటర్లు ఇంటి వద్దనే ఉండి బయటకు రాలేదు. దీంతో పోలింగ్ మందకొడిగా సాగింది. మధ్యాహ్నం వరకు కొంచెం పోలింగ్ శాతం పెరిగింది. 12–1గంటల మధ్య పోలింగ్‌లో మార్పు వచ్చింది. అప్పటి వరకు 24.0 5 శాతం పోలింగ్ జరగగా, 3 గంటకు 36.63 శాతం నమోదైంది. అర్బన్ ప్రాంతమైన ఎల్‌బీనగర్‌లో పోలింగ్ నెమ్మదిగా సాగింది. వృద్ధులు, వికలాంగులు పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎల్బీనగర్‌లో పోలింగ్ ముగిసే సరికి 49.11 శాతం నమోదైంది.


ఓటు వేసేందుకు క్యూలో నిల్చున్న ఓటర్లు

గతం కంటే తగ్గిన పోలింగ్:
గత 2018 ఎన్నికల్లో ఎల్‌బీనగర్‌లో 49.50 పోలింగ్ శాతం నమోదైంది. ఈ ఎన్నికల్లో 43.59 శాతం నమోదైంది. గతంలో కంటే ఇప్పుడు 5.91 శాతం తగ్గింది. ఎల్‌బీనగర్ కొంత మందికి ఊర్లలో కూడా ఓటు ఉండడంతో చాలా మంది ఊర్లకు చేరగా పలువురు మాత్రం ఓటు వేసేందుకు అనాసక్తి కనబరిచారు.

ఓటర్లు గ్రామాలకు వెళ్లడమే కారణం?
ఎల్‌బీనగర్ నియోజకవర్గంలో ఓటర్లు అధిక శాతం గ్రామాలకు తరలివెళ్లడంతో భారీగా పోలింగ్ తగ్గినట్లు తెలుస్తోంది.

పోలైన ఓట్లు 2.91 లక్షలు

లింగోజిగూడ: ఎల్‌బీనగర్ నియోజకగర్గంలో మొత్తం 5,93,704 ఉండగా, వీటిలో గురువారం 2,91,572 ఓట్లు పోల్ అయ్యాయి. 2018 ఎల్‌బీనగర్‌లో జరిగిన ఎన్నికల్లో మొత్తం 4,49,802 ఓట్లు ఉండగా, వీటిలో 2,50,187 మంది మాత్రమే తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సారి పోలింగ్ శాతం మొత్తం 49.11 నమోదైంది. 2018 కంటే ఈసారి ఎల్‌బీనగర్ నియోజకవర్గంలో 1,43,902 ఓటర్లు పెరిగారు. ఓటు హక్కు వినియోగించుకున్న వారు మాత్రం ఈ సారి 8,517 మంది పెరిగారు. కాగా, ప్రభుత్వ ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ ఓట్లు, వయోవృద్ధుల, వికలాంగుల హోం ఓటింగ్ ఓటులను కూడా లెక్కించారు.

ఓటరు కార్డుకు ఆధార్‌కార్డుకు అనుసంధానం చేయకపోవడంతో సొంతూర్లతో పాటు ఎల్‌బీనగర్ నియోజకవర్గంలో రెండు ఓట్లు ఉన్నట్లు తెలుస్తోంది. దీనిలో భాగంగానే ఓటింగ్ శాతం తగ్గింది. మొత్తానికి ఓటర్లు ఓటు వేసేందుకు అంతగా ఆసక్తి చూపలేదని తెలుస్తోంది.

మధ్యాహ్నం ఖాళీగా పోలింగ్ కేంద్రాలు:
మధ్యాహ్నం సమయంలో సగం పోలింగ్ బూత్‌లు ఖాళీగా దర్శనమిచ్చాయి. ఏ పోలింగ్ బూత్ చూసినా పదుల సంఖ్యలోనే ఓటర్లు ఉన్నట్లు దర్శనమిచ్చాయి. దీంతో ఓటర్లు లేక పోలింగ్ బూత్‌లు వెలవెలబోయాయి.

◆ సెల్‌ఫోన్లు పోలింగ్ కేంద్రాలకు అనుమతించబోరని తెలియక చాలా మంది ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు తమ మొబైల్స్ తీసుకొచ్చారు. తీరా బూత్‌లోకి మొబైల్ అనుమతి లేదని చెప్పడంతో ఓటర్లు కాస్త ఇబ్బంది పడ్డారు. బయటకు వెళ్లొచ్చి మళ్లీ క్యూలైన్‌లో నిల్చుని ఓటేయాల్సి వస్తోందిని వాపోయారు.

మొదటిసారి ఓటేసిన యువత

వనస్థలిపురం: మొదటిసారి ఓటు హక్కు పొందిన యువ ఓటర్లు ఓటు వేయడానికి ఉత్సాహం చూపించారు. ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద తమ తల్లిదండ్రులతో కలిసి వచ్చి మొదటిసారి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.


హయత్‌నగర్‌లో ఓటు వేసిన యువతి


బీఎన్‌రెడ్డినగర్‌లో.. కె.సత్య


బీఎన్‌రెడ్డినగర్‌లో... కావ్య


గడ్డిఅన్నారంలో... ఆకాష్


శారదానగర్‌లో.. సూర్య అభయ్


శ్రీవైష్ణవి, వనస్థలిపురం


నసీర్, బీఎన్‌రెడ్డినగర్

• ఓటు వేసిన ప్రముఖులు


హుడాసాయినగర్‌లో... బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి


బీఎన్‌రెడ్డి నగర్‌లో కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి


ఎల్‌బీనగర్‌లో.. స్వతంత్ర అభ్యర్థి వీరభోగ వసంతరాయలు


మన్సూరాబాద్‌లో తల్లితో .. కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి


వనస్థలిపురంలో... కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి


హయత్‌నగర్: పోలింగ్ సమయంలో ముగియడంతో ఓటర్లను అడ్డుకుంటున్న పోలీసులు

5 గంటల తర్వాత కూడా బారులు తీరిన ఓటర్లు


లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో...


జానకీ ఎన్‌క్లేవ్ కమ్యూనిటీ హాల్ లో...

లింగోజిగూడ: ఎల్‌బీనగర్ నియోజకవర్గ పరిధిలోని లింగోజిగూడ డివిజన్‌లో పలు పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ సమయం ముగిసిన తర్వాత కూడా ఓటు వేసేందుకు పలువురు బారులు తీరారు. పోలింగ్ సమయం సాయంత్రం 5 గంటలకు ముగియగా, అప్పటికే లైన్‌లో నిల్చున్న వారందరికీ ఓటు వేసేందుకు అధికారులు అవకాశం ఇచ్చారు. డివిజన్ పరిధిలోని జానకీ ఎన్‌క్లేవ్, అపోలో, లిటిల్ ఫ్లవర్, సరూర్‌నగర్ ఉన్నత పాఠశాలల్లోని పోలింగ్ బూత్‌ల వద్ద లైన్‌లో ఉన్న 70 నుంచి 100 మందికి ఓటు వేసేందుకు వరకు అవకాశం కల్పించారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు: డీసీపీ సాయిశ్రీ


పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న రాచకొండ సీపీ చౌహాన్

నాగోలు: ఎల్‌బీనగర్ జోన్ పరిధిలో అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని ఎల్‌బీనగర్ డీసీపీ సాయిశ్రీ తెలిపారు. గురువారం సాక్షితో మాట్లాడుతూ, గురువారం ఉదయం నుంచి పోలింగ్ బూత్‌ల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. చెదురుమదురు ఘటనలు తప్ప ఎలాంటి గొడవలకు తావులేకుండా ఎన్నికలు ముగిశాయన్నారు. ఈవీఎంలను ఆయా కౌంటింగ్ కేంద్రాలకు పటిష్ట బందోబస్తు మధ్య తరలిస్తామన్నారు. రాచకొండ పోలీస్ కమిషనర్ డీఎస్ చౌహాన్ పర్యవేక్షణలో ఎల్‌బీనగర్ సీపీ క్యాంప్ కార్యాలయంలో నుంచి ప్రతి క్షణం ఎన్నికల సరళిని పరిశీలించామన్నారు. పోలీస్ కమిషనర్ డీఎస్ చౌహాన్ ఎల్‌బీనగర్ జోన్ పరిధిలోని పలు పోలీస్ కేంద్రాలకు వెళ్లి బందోబస్తును పరిశీలించారు.

మలక్‌పేట కాంగ్రెస్ అభ్యర్థిపై మజ్లిస్ నాయకుల దాడి

ఎమ్మెల్యే బలాలపై పోలీసులకు ఫిర్యాదు చేసిన షేక్ అక్బర్


కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్‌పై దాడి చేస్తున్న మజ్లిస్ నాయకులు

సైదాబాద్: పోలింగ్ బూత్ పరిశీలించేందుకు వచ్చిన మలక్‌పేట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షేక్ అక్బర్‌పై మజ్లిస్ పార్టీ నాయకులు దాడి చేశారు. బాధితుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు... సైదాబాద్ డివిజన్‌లోని జాకీర్ హుస్సేన్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌ను గురువారం సాయంత్రం 5 గంటలకు మలక్‌పేట నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్ పరిశీలించేందుకు వెళ్లారు. అప్పటికే అక్కడ ఉన్న మలక్‌పేట ఎమ్మెల్యే, ఎంఐఎం అభ్యర్థి అహ్మద్ బలాల పోలింగ్ సమయం ముగిసిందని, పోలింగ్ బూత్ లోపలికి వెళ్లొద్దని అన్నారు. పోలీసులు కూడా సమయం మించిపోయిందని చెప్పటంతో అక్బర్ బూత్‌లోకి వెళ్లకుండా తన వాహనం ఎక్కేందుకు వస్తుండగా.. అక్కడే ఉన్న మజ్లిస్ నాయకులు ఒక్కసారిగా దాడికి దిగారు. అక్బర్ సెక్యూరిటీ గార్డులు అడ్డుకోబోయిన దాడికి యత్నించారు. అక్కడే ఉన్న సైదాబాద్ ఇన్‌స్పెక్టర్ వెంటనే స్పందించి.. దాడికి పాల్పడుతున్న వారితో సహా ఇరువర్గాలను తమ సిబ్బందితో కలిసి లాఠీచార్జ్ చేసి చెదరగొట్టారు. అనంతరం కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్ తనపై దాడి జరిగిందని సైదాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మలక్‌పేట ఎమ్మెల్యే, మజ్లిస్ అభ్యర్థి అహ్మద్ బలాల ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లఘించడమే కాకుండా తన అనుచరులు తయ్యబ్, సుజా మరో 15 మందితో కలిసి తనను చంపేందుకు దాడి చేశారని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

మలక్‌పేటలో తగ్గిన ఓటింగ్ శాతం


దిల్‌సుఖ్‌నగర్‌లో.. ఓటు వేసిన అనంతరం వికలాంగురాలును తీసుకెళ్తున్న కుటుంబ సభ్యుడు


అక్బర్‌బాగ్ ఆనంద్‌నగర్ కమ్యూనిటీహాల్ వద్ద..

మలక్‌పేట/దిల్‌సుఖ్‌నగర్: మలక్‌పేట నియోజకవర్గంలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. పోలింగ్ శాతం గతం కంటే తగ్గింది. అధికారులు ఇచ్చిన సమాచారం మేరకు ఐదు రౌండ్లు ముగిసే సరికి సాయంత్రం ఓటింగ్ శాతం 39 నమోదైంది. 2018 లో 42.36 శాతం ఉండగా.. 2014లో 52 శాతం ఉంది. 300 పోలింగ్ సెంటర్లలో ఉదయం 7 నుంచి పోలింగ్ ప్రక్రియ ప్రారంభమైనప్పటికీ రెండు గంటలకోసారి పోలింగ్ శాతాన్ని అధికారులు వెల్లడించారు. మధ్యాహ్నం ఒంటి గంట వరకు 18.16 శాతం, మూడు గంటలకు 29.16 శాతం, ఐదు గంటలకు 36.9 శాతం, పోలింగ్ పూర్తి అయ్యే సరికి 39 శాతం నమోదైంది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఒకటి, రెండు పోలింగ్ సెంటర్లు తప్పా మిగిలిన పోలింగ్ బూత్‌లు ఓటర్లు లేక వెలవెలబోయాయి. మధ్యాహ్నం 3 నుంచి ఓటర్లు బయటికి వచ్చారు.

పోలింగ్ సరళి..
ఓటర్ల జాబితాలో పేర్లు లేకపోవడం, తప్పుల తడకగా ఉండటంతో పలుప్రాంత వాసులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కాలనీలు, బస్తీలలో ఉన్న పలువురు ఓటర్ల జాబితాలో పేర్లు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఓటు వేయడానికి ప్రజలు ఆసక్తి చూపడం లేదని, చాలా వరకు ఓటర్లు గ్రామాలకు వెళ్లారని, దీంతో ఓటింగ్ శాతం తగ్గుముఖం పట్టిందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

గట్టిపోలీస్ బందోబస్తు
నియోజకవర్గంలోని 300 పోలింగ్ సెంటర్ల వద్ద పోలీసు బందో బస్తు ఏర్పాటు చేశారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మకంగా ఉన్నా వాటిని గుర్తించి గతంలో చోటు చేసుకున్న సంఘటన నేపథ్యంలో భవనాల వద్ద సాయుధ బలగాలు బందోబస్తు కొనసాగించాయి.


మన్సూరాబాద్ నుంచి ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్‌కు తరలిస్తున్న ఎన్నికల సిబ్బంది


తిరుమలహిల్స్‌లో... బీజేపీ ఎమ్మెల్సీ ఏవీఎన్‌రెడ్డి, కుటుంబ సభ్యులు


ఓటర్లు లేక వెలవెల బోయిన సలీంనగర్ సెయింట్ డామ్నిక్స్ స్కూల్ పోలింగ్ సెంటర్

మలక్‌పేటలో మళ్లీ మజ్లిస్ ?

- దీలాపడ్డ బీజేపీ శ్రేణులు
- కాంగ్రెస్‌కు అంతుచిక్కని ఓటరు నాడి

దిల్‌సుఖ్‌నగర్/చంచల్‌గూడ: ఎట్టకేలకు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ప్రశాతంగా ముగిశాయి. మలక్‌పేట నియోజకవర్గంలో ప్రధాన పార్టీలు రణరంగంలో ఉన్నప్పటికీ ప్రధాన పోటీ మాత్రం ఎంఐఎం, బీజేపీ, కాంగ్రెస్, బీఆర్‌ఎస్ మధ్యలో నెలకొంది. గత మూడు పర్యాయాల నుంచి ఎంఐఎం సిట్టింగ్ సీటు కావడంతో ఈసారి కూడా అభ్యర్థి అహ్మద్ బలాలా నాలుగోసారి విజయం నమోదు చేస్తానని గట్టి నమ్మకంతో ఉన్నాడు. మైనార్టీ ఓట్లు, అభివృద్ధి, హిందువుల ఓట్లపై నమ్మకం పెట్టుకున్న బలాలా మెజార్టీ పెంచుకోవడంపై దృష్టి సారించాడు. బీజేపీ అభ్యర్థి ప్రాంతానికి చెందిన పలు కుల సంఘాలు ఎంఐఎం అభ్యర్థికి మద్దతు పలకడం గమనర్హం.

బీజేపీ మేకపోతు గాంభీర్యం...
ఇక బీజేపీ పార్టీ విషయానికి వస్తే ఈసారి ఖచ్చితంగా గెలుస్తామనే ధీమా వ్యక్తం చేస్తుంది. కానీ ఆశించిన స్థాయిలో పోటీ ఇవ్వలేకపోయామని సొంత పార్టీ నాయకులే చెబుతున్నారు. గెలుస్తామనే మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నప్పటికీ రెండో స్థానం వచ్చినా పర్వాలేదని క్యాడర్ ఆశిస్తోంది. బీజేపీ సీటుకై ప్రస్తుత అభ్యర్థితో పాటు సైదాబాద్ కార్పొరేటర్ భర్త కొత్తకాపు రవీందర్‌రెడ్డి సీటు కోసం తీవ్ర ప్రయత్నాలు చేసి ఎన్నికల ప్రచారం సాధనాలను కూడా సిద్ధం చేసుకున్నాడు. ఆఖరి నిమిషంలో సీటు సంరెడ్డి సురేందర్ రెడ్డిని వరించడంతో రవీందర్‌రెడ్డి తీవ్ర నిరాశకు గురయ్యాడు. ఎన్నికల మేనేజ్‌మెంట్‌లో దిట్ట అయిన రవీందర్‌రెడ్డికి సీటు ఇస్తే ఎంఐఎం ఎమ్మెల్యే సీటుకు గురి పెట్టడం ఖాయమని బీజేపీ క్యాడర్‌లో గట్టిగా ఉండే. ఒక వేళ రవీందర్‌రెడ్డికి సీటు కేటాయిస్తే ఇబ్బంది కలగవచ్చని సిట్టింగ్ ఎమ్మెల్యే అహ్మద్ బలాలా సైతం తర్జనభర్జన పడ్డాడు. మలక్‌పేటలో చాలా మంది సీనియర్ నేతల తో పాటు ఇద్దరు సిట్టింగ్ కార్పొరేటర్లు ఉన్నప్పటికీ ఎవరికీ ఎన్నికల కీలక బాధ్యతలు అప్పగించకుండా అభ్యర్థి అన్నీ తానై వ్యవహరించడంతో బీజేపీ క్యాడర్ గందరగోళానికి గురైంది.

మైనార్టీ ఓట్లు గెలిపిస్తాయని కాంగ్రెస్..
ఇక కాంగ్రెస్ విషయానికి వస్తే రియల్టర్ వ్యాపారి షేక్ అక్బర్ కూడా మైనార్టీ ఓట్లపై ఆశలు పెట్టుకున్నాడు. టీడీపీ పోటీలో లేకపోవడంతో ఆ పార్టీ ఓట్లతో పాటు కాంగ్రెస్ ఓటు బ్యాంకుతో గట్టెకొచ్చని ధృఢ నమ్మకంతో ఉన్నాడు. ఎంఐఎం, బీఆర్‌ఎస్ మధ్య స్నేహపూర్వక పోటీ ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలు, అభివృద్ధి తనకు విజయం సాధించి పెడతాయని గులాబీ పార్టీ అభ్యర్థి తీగల అజిత్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేస్తున్నాడు. డిసెంబర్ 3వ తేదీన విజయం ఎవరిని వరిస్తుందో వేసి చూద్దాం.

• ఓటు వేసిన మలక్‌పేట అభ్యర్థులు..


మలక్‌పేటలో .. హోంమంత్రి మహమూద్ అలీ


సైదాబాద్‌లో బీజేపీ అభ్యర్థి సంరెడ్డి సురేందర్‌రెడ్డి దంపతులు


యాకత్‌పురా బీజేపీ అభ్యర్థి వీరేంద్రబాబు యాదవ్


ఐఎస్‌సదన్‌లో బీఆర్‌ఎస్ అభ్యర్థి సామ సుందర్‌రెడ్డి, స్వప్నారెడ్డి


మూసారంబాగ్‌లో.. బీఆర్‌ఎస్ అభ్యర్థి అజిత్‌రెడ్డి దంపతులు


వనస్థలిపురంలో.. మలక్‌పేట కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్


చార్మినార్ పంజేషాహాలో ఓటు వేసిన మజ్లిస్ అభ్యర్థి అహ్మద్ బలాల


ఆర్‌కేపురంలో ఓటు వేసిన దేప సురేఖ భాస్కర్‌రెడ్డి తదితరులు